తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY
సంపుటి : 23 సంచిక : 18 | గురువారం జనవరి 2 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

కొత్త సంవత్సరంలో అలరించనున్న సినిమాలు ఇవే...

8 లో..

ఇదండీ..కబురు..





# చరిత్రలో కేసీఆర్ నిలిచిపోతారు

**ఎవరి వల్ల కానిది కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమైంది**
**మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రం బాగు : మాజీ మంత్రి కేటీఆర్**

కబురు,హైదరాబాద్ జనవరి 1:

చరిత్రలో కేసీఆర్ ఎప్పటికీ నిలిచిపోతారని, ఎవరి వల్ల కానిది కేసీఆర్ వల్లే సాధ్యం అయిందని అది అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఆంగ్ల నూతన సంవత్సరం మొదటి రోజున తెలంగాణ భవన్‌కు విచ్చేసి బీఆర్ఎస్ నాయకత్వం మొత్తం ఇక్కడ కొలువుదీరి బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉంది. మనందరం మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నది ఒక్కటే.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే ఒకే ఒక్క కోరితో గట్టిగా పని చేస్తున్నాం. కేసీఆర్ నాయకత్వంలో మన పార్టీ మరిన్ని విజయాలు నమోదు చేయాలని, ప్రజల ఆశీస్సులు పూర్తిస్థాయిలో తిరిగి పొందాలని, మనకు ఎదురయ్యే అడ్డంకులు ఎదుర్కొనే శక్తి ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని, మీ కుటుంబాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. కులమతాలకు అతీతంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ దేశం, రాష్ట్రం ఎల్లవేళలా ప్రశాతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్‌కు గులాబీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# న్యూఇయర్ వేళ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశా నిర్ధేశం



కబురు,హైదరాబాద్ జనవరి 1: నూతన సంవత్సరం వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేల కు దిశా నిర్ధేశం చేశారు. ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై పలు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ ఎమ్మెల్యేలపై సీరియస్ అయ్యారు. ఎమ్మెల్యేల ప్రోగ్రెస్ రిపోర్టులు తన వద్ద ఉన్నాయని, నేను మారాను.. మీరు కూడా మీ తీరు మార్చుకోవాలని సీఎం సూచించారు. నియోజకవర్గాల్లో గ్రూప్ రాజకీయాలు పక్కన పెట్టి కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలని, కార్యకర్తలకు సమయం కేటాయించి వారి సమస్యలపై దృష్టి పెట్టాలని చెప్పారు. ముందు ముందు కాంగ్రెస్ లోకి వలసలు చాలానే ఉన్నాయని, స్థానిక సంస్థల ఎన్నికలే చాలా కీలకమని అన్నారు. అందరూ సమన్వయంతో ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని, స్థానిక సంస్థల్లో సత్తా చాటి, తమ తమ నియోజకవర్గాలను మరింత బలోపేతం చేసుకోవాలని రేవంత్ రెడ్డి అన్నారు.

## జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**సౌకర్యాలపై ప్రయాణికులతో మంత్రి పొన్నం ఆరా**



కబురు,హైదరాబాద్ జనవరి1:
సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్‌లో ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ పరిశీలించారు.. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్ లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు..

02



## ఆ నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయొచ్చు

కబురు,హైదరాబాద్ జనవరి 1:
ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు. నిబంధనలు పాటిస్తూనే ఆక్రమణలు కూల్చివేశామని ప్రకటించారు. "నీటి వనరుల్లోని నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయవచ్చు. ఇటీవల జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఇదే అంశంపై తీర్పు ఇచ్చింది.

02



## ఆలయాలకు పోటెత్తిన భక్తులు

కబురు,హైదరాబాద్ జనవరి 1:
కొత్త సంవత్సరం వేడుకలు మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. చిన్నా, పెద్దా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో భాగస్వాములై.. కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. ఇక న్యూ ఇయర్ సంబురాలు ముగియడంతో.. బుధవారం ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆలయాలకు భక్తులు తరలి వెళ్తున్నారు. నూతన సంవత్సరం రోజున తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని, అంతా శుభం జరగాలని భక్తులు కోరుకుంటున్నారు. ఇక భక్తుల తాకిడిని ముందే ఊహించిన ఆలయాల అధికారులు.. వారి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ, జోగులాంబతో పాటు ఇతర ఆలయాలకు భక్తులు బారులు తీరారు. దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. హైదరాబాద్ నగరంలోని చిలుకూరు బాలజీ టెంపుల్, బిర్లా మందిర్, పెద్దమ్మ తల్లి ఆలయం, జూబ్లీహిల్స్, హిమాయత్ నగర్‌లోని టీటీడీ ఆలయాలు, పద్మారావు నగర్‌లోని స్కంధగిరి టెంపుల్‌కు భక్తులు పోటెత్తారు.

## 16 మంది టీచర్లపై వేటు

కబురు,హైదరాబాద్ జనవరి 1:



యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మీ, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మీ, కిరణ్‌కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు.

2 లో

## నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష



టీజీ టెట్ 2024 అర్హత పరీక్షలను ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలకు 2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్ హాల్ టికెట్లు 2024. అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

కబురు,హైదరాబాద్ జనవరి 1:
జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు.

మిగతాద్ది 2 లో

## షరతుల పేరుతో రైతుల నోట్లో మట్టికొట్టే యత్నం

**- రైతుభరోసాపై హరీష్ రావు విమర్శలు**



కబురు,సంగారెడ్డి,జనవరి 1:
షరతుల పేరిట రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'పత్తి, చెరకు, పసుపు పంటలకు ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇస్తామంటున్నారు. కొండలు, గుట్టలు సాగు చేసే వారికి రైతు భరోసా రాదని చెబుతున్నారు. ఇప్పుడు రైతు భరోసాకు కూడా షరతులు పెడుతున్నారు.రైతు భరోసా కోసం రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకుంటారంట. బడా కంపెనీలు, కార్పొరేట్ వ్యాపారులకు మాత్రం ఎలాంటి షరతులు ఉండవు. రైతులను దోషిగా నిలబెట్టే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు? రైతులను మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఏ దరఖాస్తు లేకుండా భారాస ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. కాంగ్రెస్ నాయకుల చుట్టూ రైతులు తిరగాలని ఈ ప్రభుత్వం చూస్తోంది. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పినట్టు ఎకరానికి రూ.15వేల చొప్పున ఇవ్వాలి. వానాకాలం, యాసంగి పంటలకు కలిపి ఒకేసారి రూ.15వేల చొప్పున ఇవ్వాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# అభివృద్ధా? అంతరమా?



సాధారణంగా కనిపించే లెక్కలు అసాధారణమైన అనేక అంశాలను మనకు పట్టి ఇస్తాయి. మన దేశ ప్రజలు దేని మీద ఎంత ఖర్చు చేస్తున్నారు లాంటి లెక్కలు చూసినప్పుడు సమాజంలో వచ్చిన అనేక మార్పులు కళ్ళకు కడతాయి. అతి విస్తృత స్థాయిలో దాదాపు 2.61 లక్షల గృహాలను సర్వే చేసి సేకరించిన సమాచారంతో గణాంకాలంటే ఇక వేరే చెప్పేది ఏముంది! ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గృహ వినియోగ వ్యయ సర్వే (హెచ్‌సీఈఎస్) అందుకు ప్రత్యక్ష ఉదాహరణ. 2023 ఆగస్ట్ నుంచి 2024 జూలై మధ్య ప్రజల వినియోగాన్ని ఈ తాజా సర్వే ఫలితాలు తెలియజేస్తున్నాయి.సర్వసాధారణంగా అయిదేళ్ళకోసారి జరిపే ఈ సర్వేను వరుసగా గత ఏడాది, ఈ సంవత్సరం కూడా నిర్వహించడం విశేషమే. ప్రజా క్షేమం కోసం ప్రభుత్వం చేపట్టాల్సిన పథకాలు, అనుసరించాల్సిన విధానాలకు ఇలాంటి సర్వే ఫలితాలు దిక్సూచి. అలాగని వాస్తవాల సమగ్ర స్వరూపాన్ని ఇవి ప్రతిబింబిస్తాయని అనుకోలేం. అనేక ఇతర అంశాలు ఈ గృహవినియోగ వ్యయం లెక్కలను ప్రభావితం చేస్తాయన్న సంగతి విస్మరించి, వీటిని బట్టి జనజీవన ప్రమాణాల స్థాయిని నిర్ధారిస్తే అది సరికాదు. వేతనాలతో సహా అనేక ఇతర అంశాలపై సమాచారంతోనూ బేరీజు వేసుకోవాలి.2023-24కి గాను కేంద్ర గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వ శాఖ గత వారం విడుదల చేసిన ఈ హెచ్‌సీఈఎస్ సర్వే అనేక అంశాలను విశ్లేషకుల దృష్టికి తెచ్చింది. దేశ ఆర్థిక రంగంలో వినియోగదారుల డిమాండ్ ఏ మేరకుంది, మరీ ముఖ్యంగా మహానగరాల్లో ఎలా ఉంది, దాన్నిబట్టి మన ఆర్థిక వ్యవస్థ ప్రస్థానాన్ని ఎలా అంచనా వేయాలనే దానిపై కొంతకాలంగా అనేక సందేహాలు, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజా హెచ్‌సీఈఎస్ సర్వే ఫలితాల పట్ల అందరిలో ఆసక్తి నెలకొంది. నిజానికి, దాదాపు 11 ఏళ్ళ విరామం తర్వాత గడచిన రెండేళ్ళుగా ఈ సర్వేలు వెలువడడం విశేషం. గడచిన ఏడాదితో పోలిస్తే 2023-24లో ఆహారపదార్థాలపై జనం వెచ్చించే మొత్తం పెరిగినట్టుగా తాజా సర్వేలోని గణాంకాలు చెబుతున్నాయి. గ్రామీణ కుటుంబాలు చేసే మొత్తం ఖర్చులో సైతం... తిండికి వెచ్చించేది మునుపు 2022-23లో 46.4 శాతం ఉండేది. ఇప్పుడు 2023-24లో అది 47.04కి పెరిగింది. పట్టణప్రాంత నివాసాల్లోనూ ఇలాంటి పరిస్థితే. ఆహారంపై జనం ఎక్కువ వ్యయం చేస్తున్నా, ఇప్పటికీ ఇంటి బడ్జెట్‌లో ఆహారేతర అంశాలదే సింహభాగం.ఆహారం మీద చేస్తున్న ఖర్చు ఏటేటా పెరుగుతున్నదన్నది మాత్రం స్పష్టం. అంత మాత్రం చేత ప్రజలందరి జీవన ప్రమాణాలు, పౌష్టికాహారం పట్ల శ్రద్ధ, ఆహార భద్రత అధికమయ్యాయని అనుకోలేం. ఆహార ద్రవ్యోల్బణం పెరగడంతో తిండిపై జనం చేయాల్సి వస్తున్న ఖర్చు కూడా అనివార్యంగా పెరిగిందన్నది విస్మరించలేం. ఇంకా చెప్పాలంటే, ఈ 2023-24లో గృహవినియోగ వ్యయం 8 - 9 శాతం దాకా పెరిగింది కానీ, అందుకు కూడా ద్రవ్యోల్బణమే ప్రధాన కారణం. దాన్ని గనక తీసేస్తే, అసలు సిసలు లెక్కల్లో వినియోగం ఏ మేరకు పెరిగిందన్నది తేలుతుంది. ఆ రకంగా చూస్తే, గృహవినియోగ వ్యయం కేవలం 3.5 శాతమే పెరిగిందట. ఆ పెరుగుదల కూడా 2024 ఆర్థిక సంవత్సరంలోని వాస్తవిక స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటు 8.2 శాతం కన్నా చాలా తక్కువ. అదీ విశ్లేషకులు తేలుస్తున్న మాట. అంటే, సర్వే గణాంకాలు పైకి ఏమి చెప్పినా, అసలు సిసలు వినియోగ వ్యయ వృద్ధి నత్తనడకనే సాగుతోందని అర్థం. దీనికీ మళ్ళీ కారణం - ద్రవ్యోల్బణం, అందులోనూ ఆహార ద్రవ్యోల్బణమే. ఈ సమస్యను సత్వరమే పరిష్కరించాలి. సర్కారు సైతం ఈ సంగతి గ్రహించకపోలేదు. ఆహార సరఫరా వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు ప్రయత్నం కూడా చేసింది. ఆహార నిల్వలు, అలాగే కొన్ని ఆహార పదార్థాలు - కూరగాయల ఎగుమతులపై నిషేధం, వంట నూనెల లాంటి వాటిపై దిగుమతి సుంకాల తగ్గింపు తదితర చర్యలు చేపట్టింది. ఈ చర్యల వల్ల కొంత ఫలితం వచ్చింది. ఆహార ద్రవ్యోల్బణానికి ఒక మేర ముకుతాడు వేయగలిగారు. కానీ, ఇవన్నీ శాశ్వత పరిష్కారం చూపలేవు.ఇవాళ్టికీ మనం వ్యవసాయాధార దేశం కావడం, అందులోనూ మన వ్యవసాయమంతా ప్రధానంగా వర్షాధారమైనది కావడం ప్రధానమైన అవరోధం. ఇక, తాజా సర్వే ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో తలసరి నెలవారీ గృహ వినియోగ వ్యయం నిరుటి రూ. 3,773 నుంచి రూ. 4,122కు పెరిగింది. పట్టణాల్లో అది రూ. 6,459 నుంచి రూ. 6,996కు హెచ్చింది. ఖర్చు విషయంలో గ్రామీణ - పట్టణ ప్రాంతాల మధ్య అంతరం అంతకంతకూ వేగంగా తగ్గుతోందని ఈ సర్వే డేటా చెబుతోంది. పుష్కరకాలం క్రితం 2011-12లో ఆ వ్యత్యాసం 83.9 శాతం. నిరుడు అది 71.2 శాతం. ఇప్పుడు 69.7కు తగ్గాయని సర్వే మాట. ఖర్చుల్లో అంతరాలు తగ్గినట్టు పైకి కనిపిస్తున్నా, అది వేతనంలో గణనీయమైన పెరుగుదల వల్ల వచ్చినవని చెప్పలేం. ఎందుకంటే, 2023-24తో ముగిసిన అయిదేళ్ళ కాలంలో గ్రామీణ వేతనాలు నామమాత్రంగా 5.2 శాతమే పెరిగాయి. పైగా, వాస్తవ వేతన వృద్ధి మైనస్ 0.4 శాతమే. అంటే, ఇవాళ్టికీ గ్రామీణ - పట్టణ, ధనిక - పేద అంతరాలు గణనీయంగానే ఉన్నాయన్నది నిష్ఠుర సత్యం. ఎక్కువగానే ఖర్చు పెడుతున్నారన్నది సర్వేల సారమైనా, చాలీచాలని జీతాలతో, బతుకు బండి ఈడుస్తున్న బడుగుల మాట ఏమిటి? అసలు ఖర్చే పెట్టలేని సగటు ప్రాణుల స్వరాలను ఈ సర్వేలు సరిగ్గా పట్టుకోగలుగుతున్నాయా? ఆ అసమానతలు తొలగించగలిగితేనే ప్రయోజనం. తొలగించడానికి తోడ్పడగలిగితేనే ఈ లెక్కలకు సార్థకత.

# న్యూ ఇయర్ వేళ.. హోటల్ కిచెన్‌లోకి వెళ్లిన అధికారులు.. దిమ్మతిరిగే షాక్



ఒకవైపు వరుస తనిఖీలతో హోటల్స్.. రెస్టారెంట్లపై ఉక్కుపాదం మోపుతున్నా.. కొందరు నిర్వాహకులు మాత్రం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూనే ఉన్నారు. సీజ్ చేస్తున్నా.. కఠిన చర్యలు తీసుకుంటున్నా.. రెస్టారెంట్లు, హోటల్స్ తీరు ఏమాత్రం మారడంలేదు. హైదరాబాద్‌లో ఎక్కడ తనిఖీలు చేసినా.. అవే కుళ్లిపోయిన పదార్థాలు, కిచెన్స్‌లో అదే అపరిశుభ్ర వాతావరణం దర్శనమిస్తుండడం షాకిస్తోంది. తాజాగా.. మేడ్చల్ జిల్లా కొంపల్లిలోని పలు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు చేశారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించడంలేదనే ఆరోపణలతో కొంపల్లిలోని ఉలవచారు, మల్నాడు కిచెన్, ట్రైన్ థీమ్ రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. దాంతో.. కీలక విషయాలు బయటపడ్డాయి.ఆయా రెస్టారెంట్లలోని కిచెన్స్‌లో కుళ్లిన పదార్థాలు, బొద్దింకలు కనిపించాయి. నాన్-వెజ్ ఐటమ్స్‌లో సింథటిక్ కలర్స్ వాడుతున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు తేల్చారు. బటర్ అప్లై చేసేందుకు పెయింట్ బ్రష్ వాడుతుండడం చూసి షాకయ్యారు. కుళ్లి కంపు కొడుతున్న టమాటాలు, ఎక్స్‌పైర్ అయిన పదార్థాలను వంటల్లో వాడుతున్నట్లు గుర్తించారు. తుప్పు పట్టిన ఫ్రిడ్జిలో ఫుడ్ ఐటమ్స్ స్టోర్ చేయడంతోపాటు.. ఒకే ఫ్రిడ్జ్‌లో వెజ్, నాన్ వెజ్‌ను నిల్వ చేస్తుండడపై సీరియస్ అయ్యారు. రెస్టారెంట్‌లోని కుళ్లిన పదార్థాల నుంచి శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపారు. తనిఖీలు పూర్తయిన తర్వాత.. కుళ్లిన పదార్థాలను డస్ట్ బిన్స్‌లో వేయించి.. ఎక్స్‌పైరీ అయిన ప్రొడక్ట్స్‌ను సీజ్ చేశారు ఫుడ్ సేఫ్టీ అధికారులు.

# ఎంత తాగావ్ అన్న.. అతని రీడింగ్ చూసి పోలీసులకే మతి పోయింది..

మందుబాబులా మజాకా కొత్త ఏడాదికి స్వాగతం పలికే సమయంలో తీరు మారలేదు. మందు కొట్టి రోడ్డు మీదకు రావద్దని ఎంత చెప్పినా వినలేదు. వెహికిల్‌తో రోడ్డెక్కిన కొందరికి మీటర్ పెడితే రీడింగ్ సెంచరీలు కొట్టింది. పోలీసు కేసుల సంఖ్య భారీగా పెరిగింది. హైదరాబాద్‌లో ఏకంగా 1406 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 619 కేసులు పెట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు మైనర్లు పట్టుబడ్డారు. ఈ ఇద్దరు మైనర్లను మహేశ్వరం పరిధిలో పట్టుకున్నారు ట్రాఫిక్ పోలీసులు. పట్టుబడినవారిలో 21 నుంచి 30 ఏళ్ల వయసున్నవారు 262 మంది ఉన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో పట్టుబడిన వాటిలో 526 టూవీలర్లు ఉన్నట్లు పోలీసులు చెప్పారు.నాంపల్లిలో కొందరు ఆటోవాలాలు హంగామా సృష్టించారు. ఫుల్‌గా తాగి రోడ్లపై హల్‌చల్ చేశారు. రోడ్డుపై వెళ్తున్న వారిని భయభ్రాంతులకు గురిచేశారు. బహదూర్‌పురాలో ఓ మందుబాబు వీరంగం సృష్టించాడు. తన బైక్ ఇవ్వాలంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగాడు. మీర్‌చౌక్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన పోలీసులు.. మందు తాగి దొరికిన వారి వాహనాలు సీజ్ చేశారు. కొందరు




మద్యం మత్తులో పోలీసులపై తిరగబడ్డారు. హయత్‌నగర్‌లో జరిగిన న్యూఇయర్ వేడుకల్లో రెండు వర్గాలుగా విడిపోయి తన్నుకున్నారు యువకులు.నగర వ్యాప్తంగా అన్ని చోట్ల తనిఖీలు నిర్వహించారు పోలీసులు. మద్యం సేవించి రోడ్డెక్కిన మందుబాబులు.. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీశారు. డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్‌కు నిరాకరించిన ఓ మందుబాబు పరుగుల తీశాడు. అతన్ని పట్టుకునేందుకు వెంటపడ్డారు. కాగా బ్రీత్‌నలైజర్ టెస్టులో ఓ వ్యక్తి రీడింగ్ చూసి పోలీసులు స్టన్ అయ్యారు. అతని రీడింగ్.. 550 mg/100ml గా వచ్చింది. దీన్ని బట్టి ఆ మందుబాబు ఎంత తాగాడో అర్థం చేసుకోవచ్చు.గత రాత్రి 10.50 గంటల సమయంలో వెంగళరావు పార్కు సమీపంలో టీఎస్ 09ఈకే 3617 నంబర్ ప్లేట్ ఉన్న బైక్‌ను నడుపుతున్న వ్యక్తిని ఆపారు. అతనికి టెస్ట్ చేయగా..550 mg/100ml గా తేలింది. పోలీసులు అతని బైక్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. దీంతో అతనిపై నెట్టింట ఓ రేంజ్‌లో మీమ్స్ పేలుతున్నాయి..

## నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష

మొదటిపేజీ తరువాయి

అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

## 16 మంది టీచర్లపై వేటు

మొదటిపేజీ తరువాయి

ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లడంతో.. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ స్పందించలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు. యాదాద్రి జిల్లాలో 16 మంది ప్రభుత్వ టీచర్లను విధుల్లో నుంచి తొలగించారు. వీరు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడంతో డీఈవో ఇటీవల నోటీసులిచ్చారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## తిరుమలల పెరిగిన రద్దీ న్యూ ఇయర్ కారణంగా భక్తుల రాక

**తిరుమల,జనవరి1:**



తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల రద్దీ నెలకొంది. న్యూ ఇయర్ సందర్భంగా బుధవారం తిరుమలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివెళ్తున్నారు. వెంకన్న స్వామిని దర్శించుకునేందుకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 8 కంపార్టుమెంట్ లో భక్తులు వేచి ఉన్నారు. ఈ క్రమంలో టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి కేవలం 8 గంటల సమయం పడుతుంది. టైమ్ స్లాట్ దర్శనానికి 4 గంటల సమయం పడుతుంది. కాగా, మంగళవారం శ్రీవారిని 62,495 మంది భక్తులు దర్శించుకుని ముక్కులు తీర్చుకున్నారు. 19,298 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. టిటిడి హుండీ ఆదాయం రూ.3.8 కోట్లుగా ఉందని అధికారులు వెల్లడించారు.

## జాబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

మొదటిపేజీ తరువాయి

క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఏశిబ లో ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్శిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడారు. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు. బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు . షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.. స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒకవేళ అలాంటి పిర్యాదులు వస్తె చర్యలు తప్పవని హెచ్చరించారు.. డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించారు.. ఎ÷-లాట్ ఫాం లను పరిశీలించారు. ఎ÷-లాట్ ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి ఇతర అధికారులు ఉన్నారు..

## ఆ నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయొచ్చు

మొదటిపేజీ తరువాయి

చట్టాలను పాటిస్తూ, కోర్టులను గౌరవిస్తూనే ఆక్రమణలు తొలగిస్తున్నాం. మానవతా దృక్పథంతో 24 గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చాం" అని రంగనాథ్ వివరించారు.

**హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం..**

హైదరాబాద్ ఖాజాగూడలోని బ్రహ్మనికుంట ప్రాంతంలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీసింది. దీనిపై గతంలో హైడ్రా కమిషనర్‌కు స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే కొనసాగిస్తున్నారని, ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఖాజాగూడలో చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతమంటూ నిర్మాణాలను కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య తదితరులు మంగళవారం అత్యవసరంగా భోజన విరామ సమయంలో విచారించాలంటూ (లంచ్ మోషన్) పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నం.18/ఇలో 12640 చదరపు గజాల స్థలంలో నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారన్నారు.

కబురు
తెలుగు దినపత్రిక
KABURU TELUGU DAILY
గురువారం జనవరి 2 2025

# బ్యాంకు ఉద్యోగాలు సాధించిన సుమలత, చరణ్




**కబురు న్యూస్, జనవరి,1**
బాన్సువాడ మండలంలోని పోచారం తండాకు చెందిన మాజీ ఉపసర్పంచ్ బలరాం నాయక్ కూతురు సుమలత ఇటీవల బ్యాంకు ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఉద్యోగం సాధించడం పట్ల తండావాసులు సుమలతను అభినందించారు. అదే తాండకు చెందిన రైతు గొప్యా నాయక్ కుమారుడైన చరణ్ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో క్లర్క్గా ఉద్యోగం సాధించడంతో తండాలో తండా పెద్దలు తండావాసులు తాండకు చెందిన ఇద్దరికీ బ్యాంకు ఉద్యోగాలు రావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 28మందిపై కేసులు...

**కబురు న్యూస్, బోధన్ జనవరి 01..**
డిసెంబరు 31 నూతన సంవత్సర వేడుకలలో భాగంగా మంగళవారం రాత్రి మద్యం సేవించి వాహనాలు నడిపిన 28 మందిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పట్టణంలోని ప్రధాన కూడల్లలో పికెట్లు ఏర్పాటు చేసి వాహనాల వేగ నియంత్రణ చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుని పోలీసులకు సహకరించిన పట్టణ ప్రజలకు సీఐ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు : పోలీస్ కమిషనర్

**కబురు న్యూస్, ఖమ్మం జనవరి 01..**

భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కలసిన పోలీసు, ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ యంత్రాంగం చేసిన సమిష్టి కృషి ఫలితమే నేటి సంతోషకరమైన వాతావరణం అని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం జిల్లా పోలీసు యంత్రాంగం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ , అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి,అడిషనల్ డీసీపీ విజయబాబు, ట్రైనీ ఐపిఎస్ రుత్వక్, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రఘు, శ్రీనివాసులు, రవి, సాంబరాజు, రవీందర్ రెడ్డి , నర్సయ్య, సుశీల్ సింగ్, అర్ఐలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ కమిషనర్ కార్యాలయ మినిస్ట్రీయల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## కొంపల్లిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

## పలు రెస్టారెంట్లలో అపరిశుభ్ర వాతావారణం గుర్తింపు

**కబురు న్యూస్, హైదరాబాద్,జనవరి1**
హైదరాబాద్ నగరంలోని కొంపల్లిలో వివిధ రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు జరుపగా, కొన్ని రెస్టారెంట్లు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించడం లేదని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఉలవచారు, మల్నాడు కిచెన్, ట్రైన్ థీమ్ రెస్టారెంట్ లలో తనిఖీలు నిర్వహించారు అధికారులు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఈ రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించిన తర్వాత నిబంధనలను పూర్తిగా అనుసరించడం లేదని అధికారులు తెలిపారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు, కొన్ని రెస్టారెంట్లలో కంట్రోల్డ్ ఫుడ్ పద్ధతులు పాటించడం లేదని తెలిపారు. రేట్లతో సహా, ఈ రెస్టారెంట్లలో నాన్ వెజ్ ఐటమ్స్ లో సింథటిక్ ఫుడ్ కలర్స్ కలిపినట్లు అధికారుల గుర్తించారు. ఇది ఆహార పదార్థాలకు హానికరం కలిగిస్తాయని, ముఖ్యంగా ఆరోగ్యపరమైన రుగ్మతలు కలుగ చేస్తాయని తెలిపారు. అలాగే కిచెన్ లో బొద్దింకలు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. కొన్ని ఆహార పదార్థాలు కుళ్లిపోయాయని, రెస్టారెంట్లలో కుళ్లిపోయిన టమాటాలు వాడుతున్నట్టు అధికారుల గుర్తించారు. ఇది భోజనాల పై ప్రభావం చూపుతుందని, ఆరోగ్యానికి ప్రమాదకరమవుతుందని తెలిపారు. కిచెన్ పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు. తుప్పు పట్టిన ఫ్రిజ్ లో ఫుడ్ ఐటమ్స్ స్టోర్ చేయడం వారి పరిశీలనలో వచ్చాయి. అలాగే ఆధికారులు, కొన్ని రెస్టారెంట్లలో ఎక్స్పైర్ అయిన ప్రొడక్ట్స్ ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా ఇతర ఆహార భద్రత నిబంధనలకు విరుద్ధంగా, కొన్ని రెస్టారెంట్లలో వెజ్, నాన్ వెజ్ వంటకాలను ఒకే ఫ్రిజ్లో నిల్వ చేయడం గుర్తించారు అధికారులు. అలాగే, కొన్ని రెస్టారెంట్లలో బటర్ అప్లై చేయడానికి పెయింటింగ్ బ్రష్ వాడుతున్నట్లు అధికారులు తెలిపారు.

## పెనుబల్లి బిసి కాలనీలో దొంగల బీభత్సం

## పలు ఇళ్లల్లో చోరీకి పాల్పడ్డ దొంగలు

**కబురు న్యూస్, ఖమ్మం,జనవరి1**
జిల్లాలోని పెనుబల్లి మండలం బిసి కాలనీలో దొంగలు మంగళవారం అర్ధరాత్రి బీభత్సం సృష్టించారు. జనసంచారం మధ్య జరిగిన ఈ దొంగతనం కలకలం రేపింది. వరుసగా మూడు ఇళ్ళలో చోరీకి పాల్పడిన దుండగులు 25 గ్రాముల బంగారం, 38 వేల రూపాయల నగదు, ఓ మొబైల్ ను అపహరించారు. ఈ సంఘటనతో కాలనీ వాసులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. దొంగతనం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరి కూడా లేకపోవడం దొంగలకు సులభంగా పని చేసింది. కాలనీలోని చుట్టుపక్కల ప్రాంతాల్లో అర్ధరాత్రి చాలా మంది ప్రజలు బయట ఉండటంతో ఈ దొంగతనం జరిగినది. అయితే కేవలం కొద్దిసేపటికే విషయం బయటకు వెలుగు చూసింది.

# కొత్త సంవత్సరం వేళ ఆత్మ హత్యల కలకలం..

**- గ్రామంలో విషాద ఛాయలు..**
**- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు**





**కబురు న్యూస్, నసురుల్లాబాద్ , జనవరి 1**
నస్రుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా ధనుంజయ్ అనే యువకుడు మద్యాన్ని అతిగా సేవించి, మద్యం దుకాణానికి సంబంధించిన పర్మిట్ రూమ్ లో మంగళవారం రాత్రి మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన సంతోష్ అనే యువకుడు ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా అపస్మారక స్థితిలో పడి ఉన్న సంతోష్ ను నిజామాబాద్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించాగా బుధవారం ఉదయం చికిత్స పొందుతూ సంతోష్ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్ గ్రామానికి చెందిన షేక్ గౌస్ అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది మద్యానికి బానిసై మంగళవారం రాత్రి దుర్కి గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఒకటే గ్రామాల్లో ముగ్గురు యువకులు చనిపోవడం పట్ల ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేసి డీఎస్పీ సత్యనారాయణ పర్యవేక్షించారు.

# ఆల్ ఇండియా డిమాండ్ డే పోస్టర్ల ఆవిష్కరణ...



**కబురు న్యూస్, బోధన్ జనవరి 01..**
అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ దగ్గర ఆల్ ఇండియా డిమాండ్ డే పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్ నగరంలో ఈ నెల 9న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాగు భూములకు రైతు భరోసా, ఒకే సారి రైతు రుణమాఫీ సక్రమంగా అమలు చేయాలని, వ్యవసాయ కూలీలకు, సన్నకారు చిన్న, మధ్య తరగతి రైతుల రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. భూమిలేని వారికి భూమి, ఆకలితో ఉన్నవారికి ఆహారం ఇల్లు లేని వారికి ఇల్లు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు, పూర్తిగా ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, వ్యవసాయ కూలీలకు 12,000 రూపాయలు అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు అఖిలభారత ఐక్య రైతు సంఘం తరపున చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు పుట్టి నడిపి నాగన్న, కమిటీ సభ్యులు పడాల శంకర్, మండల కార్యదర్శి సుల్తాన్ సాయిలు, గుంతల సాయిలు, బొంతల సాయిలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు సీతారాం, సురేందర్ సింగ్, దయాల్సింగ్, సున్న పోశెట్టి, శంకర్ గౌడ్, సాయిలు, లక్ష్మయ్య, దేశాయిలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు ఘనంగా 2025 నూతన సంవత్సర వేడుకలు...




**కబురు న్యూస్, ఖమ్మం జనవరి 01..**
బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలతో కలిసి నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బాణోత్ చంద్రావతి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్,..ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 2025 నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా మొదటిగా నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ చేశారు. ఖమ్మం జిల్లా ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ: 2025 నూతన సంవత్సరంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ గారి నాయకత్వంలో ప్రజా పాలనపై నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేసి ప్రజల పక్షాన నిలుస్తామని తెలిపారు. కెసిఆర్ గారి నాయకత్వంలో నూతన సంవత్సరంలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయాన్ని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, మాజీ ఖమ్మం మార్కెట్ చైర్మన్ గుండాల కృష్ణ, జిల్లా నాయకులు & ఉద్యమకారులు ఉప్పుల వెంకటరమణ, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జిల్లా నాయకులు కట్టా అజయ్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పెంట్యాల పుల్లయ్య, కనుమూరి వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, భాషబోయిన వీరన్న, ఉన్నం బ్రహ్మయ్య, వాచపల్లి లక్ష్మారెడ్డి, బాణాల వెంకటేశ్వర్లు, రెడ్డెం వీర మోహన్ రెడ్డి, పాలెపు రామారావు, ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, బురాన్, ఆసిఫ్ పాషా, నెమలికొండ వంశీ, రాజేష్, గొట్టముక్కల శ్రీను, పార్టీ నాయకులు ముత్యాల అప్పారావు, సద్దాం షేక్, మద్దెల విజయ్, యూత్ నాయకులు బలుసు మురళీ కృష్ణ, షారుక్ తదితర జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్లలో పురాణ ప్రవచన కార్యక్రమం



**కబురు న్యూస్, జనవరి1**

నిన్నటి నుండి జనవరి 7 వ తేదీ వరకు వాసవి కళ్యాణ భవనం కోరుట్ల లో సనాతన ధర్మ ప్రచారం సమితి ఆధ్వర్యంలో "అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞానయజ్ఞం ప్రారంభమయ్యింది.ధర్మో రక్షతి రక్షితః.. ఈ విశ్వానికి ధర్మమే మూలం. అట్టి ధర్మాచరణ విషయాలన్నింటినీ వేద వ్యాస మహర్షి పద్దెనిమిది పురాణాల ద్వారా సమాజానికి అందించారు.లోక కళ్యాణం కోరే మన పురాణ విజ్ఞానాన్ని మనం తెలుసుకోవడం తో పాటు వచ్చే తరాలకు ఈ జ్ఞానాన్ని అందించడం మనందరి బాధ్యత.పూర్వం నైమిశారణ్యం లో శౌనకాది మహా మునులకు సూత మహర్షి ద్వారా చెప్పబడిన 18 పురాణాల ప్రవచనంతో మన కోరుట్ల పట్టణమే నైమిషారణ్యంగా సుప్రసిద్ధ పౌరాణికులు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ గారి ద్వారా మారబోవుచున్నదని సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు శ్రీ మంచాల జగన్,ప్రధాన కార్యదర్శి శ్రీ బట్టు హరికృష్ణ ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.ఒక్క పురాణ శ్రవణం దొరకడమే ఎంతో పుణ్య ఫలం. ఎన్నో జన్మల పుణ్య ఫలంగా మన కోరుట్ల పట్టణంలో లభిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. తేది 1-1-2025 బుధవారం నుండి 7-1-2025 మంగళ వారం వరకు ప్రతీ రోజు సాయంత్రం 6 గ.నుండి 7-30 వరకు పద్దెనిమిది పురాణాలలో ఒకటి శ్రీ బ్రహ్మ వైవర్త మహా పురాణ ప్రవచన జ్ఞానయజ్ఞం వాసవి కళ్యాణ భవనంలో జరుగుతున్నదని,కావున జిజ్ఞాసులైన ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయగలరని జ్ఞాన యజ్ఞ నిర్వహణ కమిటీ, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, ఉపాధ్యక్షులు డాక్టర్ వేముల ప్రభాకర్, డాక్టర్ గండ్ర దిలీప్ రావు, కార్యదర్శులు వనపర్తి చంద్ర మోహన్,రాచమదుగు శ్రీనివాస్ రావు, DSV రాజన్, పిన్నంశెట్టి భాను మూర్తి, బోగ శ్రీధర్, వోడ్నాల రామ రావు తదితరులు కోరారు.

## మల్లికార్జున స్వామి వార్షికోత్సవ జాతర మహొత్సవాలు

కబురు న్యూస్, మెదక్ నర్సాపూర్.జనవరి 01..



మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 4 నుండి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికను ఆలయం ఆవరణలో ఆవిష్కరించారు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమా లను ఉత్సవాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నివాహకులు పాల్గొనడం జరిగింది.

## ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో భద్రత మాసోత్సవాలు

కబురు న్యూస్, హుజురాబాద్ జనవరి 1



కరీంనగర్ జిల్లా హుజరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచె వేణు హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఏఎం ఎఫ్ రోడ్డు భద్రత గురించి డ్రైవర్ టు వీలర్ వెహికల్ నుంచి భారీ వాహనాల వరకు గ్యారేజ్ మిత్రులకు కండక్టర్స్ సోదరులకు రోడ్డు భద్రత గురించి వివరించడం జరిగినది వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకొని గమ్యం చేరాలని వారన్నారు

## దత్తాత్రేయ స్వామి దీవెనతో ప్రజలు చల్లంగా ఉండాలి.

– రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు.

కబురు న్యూస్, రామగిరి జనవరి 1.




శ్రీ గురు దత్తాత్రేయ స్వామి దీవెనతో తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు హైదరాబాద్లోని మినిస్టర్ క్వార్టర్లలో కమాన్ పూర్ మండలం పెంచికల పేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు అన్నవేన వేణు ఆధ్వర్యంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారి క్యాలెండర్ క్యాలెండర్ను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరువురాళ్ల శేఖర్, అనవేన స్వామి, గడ్డం నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో కమాన్ పూర్ క్రీడాకారిని ప్రతిభ.

కబురు న్యూస్, రామగిరి జనవరి 1.



రాష్ట్రస్థాయి సీఎం సీఎం కప్ అథ్లెటిక్ పోటీల్లో కమాన్ పూర్ క్రీడాకారుని నల్లవెల్లి ఆనంది ప్రతిభ చూపి సిల్వర్ మెడల్ సాధించారు. ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న ఆనందిని బుధవారం హనుమకొండ లోని జేఎన్ఎం స్టేడియంలో జరిగిన సీఎం కప్పు రాష్ట్ర స్థాయి అట్లే పోటీలలో అండర్ 16 సంవత్సరాల లో 600 మీటర్ల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి ప్రతిభ చాటింది. అలాగే మండల కేంద్రంలో నల్లవెల్లి శంకర్ రెండవ కూతురు దీంతోపాటు ఎన్నో మార్లు అథ్లెటిక్ లో రానించి తన ప్రతిభను చాటుతోంది.. ఈ సందర్భంగా కోచ్ రమేష్ ,రవీందర్ కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు అన్న వేన లక్ష్మీరాజ్యం, బండ సాయి శంకర్, జబ్బార్ ఖాన్, తదితరులు అభినందించారు.

# వ్యవహారిక భాషకు గొడుగు గిడుగు..

– గిడుగు పుస్తకావిష్కరణలో

– కొలకలూరి ఇనాక్....

కబురు న్యూస్, శంకరపట్నం జనవరి, 1

గిడుగు రామమూర్తి పంతులు వ్యవహారిక భాషాభివృద్ధికి గొప్ప ఉద్యమాన్ని నడిపారని, వ్యవహారిక భాషకు గొడుగులా నిలిచారని ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు.గనులు భూగర్భ శాఖ విశ్రాంత డైరెక్టర్,మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు డా.వి.డి.రాజగోపాల్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ నారాయణగూడ తాజ్ మహల్ హెూటల్లో బుధవారం ఏర్పాటు చేసిన కవి సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాకు చెందిన కవి, రచయిత విమర్శకులు భవానీ సాహిత్య





వేదిక కరీంనగర్ అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్ సంపాదకత్వంలో వెలువడిన 'గిడుగు వ్యవహారిక భాషకు గొడుగు' కవితా సంకలనాన్ని ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యావహారిక భాషాభివృద్ధికి గిడుగు రామమూర్తి చేసిన కృషిని ఈ సంకలనంలో కవులు తమ కవిత్వంలో పొందుపరిచారన్నారు. కాలం ఆగదు కవితా పఠనం చేసిన వైరాగ్యం ప్రభాకర్ ను ఇదే సభలో ఘనంగా సన్మానించారు. వి.డి.రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళారత్న , నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు. బిక్కి కృష్ణ,తెరసం అధ్యక్షులు నాళేశ్వరం శంకరం,కవి,సినీ గేయ రచయిత, ఆంధ్రప్రదేశ్ నంది పురస్కార గ్రహీత సాదనాల వేంకటస్వామి నాయుడు, విమల సాహితీ సమితి అధ్యక్షులు జెల్ది విద్యాధర్ రావు,గజల్ క్వీన్ రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్, ప్రముఖ కవి ఎ.యల్.కృష్ణారెడ్డి , కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షురాలు డా.రాధా కుసుమ,డా.రవీంద్ర బాబు అరవా ఇరు తెలుగు రాష్ట్రాల కవులు, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ తత్వంతోనే విజయాలు సొంతం..

– మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..

కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 1

పోటీ తత్వంతో ఆడినప్పుడే క్రీడల్లో విజయాలను సొంతం చేసుకోవచ్చని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం బెజ్జంకి మండల కేంద్రంలో బెజ్జంకి క్రికెట్ అసోసియేషన్ (బీసీఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 47వ ఉమ్మడి జిల్లా స్థాయి ఎమ్మెల్యే క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించాలన్నారు. నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా క్రీడల్లో సత్తా చాటవచ్చన్నారు. గ్రామీణ ప్రాంత యువకులు క్రికెట్ లో చక్కటి ప్రదర్శన ద్వారా







గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని, తద్వారా మానకొండూర్ నియోజకవర్గానికి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని, ఓటమి గెలుపునకు నాంది కావాలన్నారు. 47సంవత్సరాలుగా నిర్విరోధంగా క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడం గొప్ప విషయమని ఆ నిర్వాహకులను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్,లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సందీప్,పార్టీ నాయకులు చెప్యాల శ్రీనివాస్, పర్ష సంతోష్, ఎండీ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగాపూర్ లో హరిహర ట్రస్ట్ క్షేత్ర పోషక సమితి ఆఫీస్ ప్రారంభం...

– విద్య, వైద్యం అందించడమే ట్రస్ట్ లక్ష్యం..

కబురు న్యూస్, వీణవంక, జనవరి 1.

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో హరిహర క్షేత్ర పోషక సమితి ట్రస్ట్ ఆఫీస్ ప్రారంభం చేయడం జరిగింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో షటిల్ వాలీబాల్ కోర్టును కూడా ట్రస్ట్ కార్యనిర్వహకులు చే ప్రారంభించడం జరిగింది. ట్రస్ట్ కార్యనిర్వహకులు మాట్లాడుతూ.. ఈ యొక్క ట్రస్ట్ ఉద్దేశము గ్రామానికి సంబంధించిన విద్యా,వైద్యము వ్యవసాయము, గ్రామాభివృద్ధికి మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తాము అని ఇంకా గ్రామంలో ఎవరైనా మాతోపాటు సహాయం చేయాలనుకుంటే మాతోపాటు చేయవలసిందిగా కోరినారు.ఈ యొక్క ట్రస్ట్ ఆఫీసుకు







మా ట్రస్ట్ సభ్యులు గంట సమ్మిరెడ్డి కంప్యూటర్ ఇచ్చారు చింతల కోమల్ రెడ్డి, మడుగురి తిరుపతి రెడ్డి లు వీరిద్దరూ ప్రింటర్ లామినేషన్ మిషన్ ఇవ్వడం జరిగింది. సింగిరెడ్డి వేణు రెడ్డి, సింగిరెడ్డి రవీందర్ రెడ్డి లు కలిసి కంప్యూటర్ టేబుల్ చైర్ ఇవ్వడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు చెప్పడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గంట సమ్మిరెడ్డి, గూటం శివప్రసాద్,బొంకురి ఓంకార్ యాదవ్,కట్కూరి దేవేందర్ రెడ్డి, పత్తి దేవేందర్ రెడ్డి, గూటం సమ్మిరెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి,వంగల కోమల్ రెడ్డి, కొమ్మిడి వెంకట్రెడ్డి, కర్ర సమ్మిరెడ్డి దాసరపు శ్రీనివాస్,చింతల నరసింహారెడ్డి,కట్కూరు అనంతరెడ్డి, సింగిరెడ్డి సంజీవరెడ్డి చింతల చంద్రారెడ్డి బొంకూరి రాజయ్య,సింగిరెడ్డి అనిత, కొక్కుల సమ్మయ్య సబ్బని శ్యామ్,తోడేటి శ్రీనివాస్ దాసరపు గురవయ్య, తణుకు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన జి.యం.లు

కబురు న్యూస్, రామగిరి జనవరి1

డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు బుధవారం స్థానిక రామగిరి అతిథి గృహం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ లో తెలియజేశారు.

రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ డిసెంబర్ నెలలో ఆర్.జి-3 ఏరియాకు నిర్దేశించిన 5.78 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.77లక్షల టన్నులు అనగా 100 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 45.10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 39.23 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 87 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.59 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.

తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ డిసెంబర్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.83 లక్షల టన్నులు అనగా 86 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను




2.94 లక్షల టన్నులు అనగా 118 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.

**అడియాల ప్రాజెక్టు డిసెంబర్ నెల ఉత్పత్తి వివరాలు వెల్లడించిన జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు**

.

అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి డిసెంబర్ నెలలోనిర్దేశించిన 0.09 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.13 లక్షల టన్నులు అనగా 145 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, 0.06 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. మున్ముందు ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. అందరికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం జి.రఘుపతి, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ఐఈ డిజియం కె. చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిపియం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ పి.రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరాభివృద్ధికి, ప్రజాసేవకు ఎప్పుడూ ముందు ఉంటా మైనంపల్లి హనుమంతరావు

## మరోసారి నిరూపించారు కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు

కబురు న్యూస్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 01



ఉత్తర తెలంగాణ ప్రజల కష్టాలను తీర్చేందుకు చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేసిన ఆయన అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. ముఖ్యంగా పారడైస్, బోయినపల్లి, కొంపల్లి, మేడ్చల్, ఆల్వాల్, హకీంపేట్, షామీర్పేట్ ప్రాంతాల ప్రజలకు మెట్రో సేవలు తీసుకురావడంలో మైనంపల్లి హనుమంతరావు ముందడుగు వేశారు. ఆయా ప్రాంతాలకు మెట్రో సేవలను తీసుకురావాలనే సంకల్పంతో మైనంపల్లి హనుమంతరావు ఎప్పటినుండో తాపత్రయపడుతున్నారు. ఏడాది క్రితం రాష్ట్రంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడంలో ఆయనే కీలకపాత్ర పోషించారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో అనేకసార్లు ఈ విషయంపై సమావేశం జరిపారు. మెట్రో సేవలు అందుబాటులోకి రావడం ద్వారా బోయిన్పల్లి, ఆల్వాల్, కొంపల్లి, హకీంపేట్, మేడ్చల్ ప్రాంతాలతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాలకు హైదరాబాద్ మహానగరం తో కనెక్టివిటీ మరింత మెరుగవుతుందని వివరించారు. కంటోన్మెంట్, సైనిక్పురి తదితర ప్రాంతాల ప్రజలకు మెట్రో సర్వీస్ ల ద్వారా కలగనున్న ఉపయోగాలను రాష్ట్ర ప్రభుత్వానికి సవివరంగా వివరించి, వారిని ఒప్పించిన ఘనత మన ప్రియతమ నేత మైనంపల్లి హనుమంతరావు కి దక్కుతుంది.

అనేక దఫాలుగా మైనంపల్లి హనుమంతరావు విన్నపాలను, విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం పారడైజ్ నుండి మేడ్చల్కు, జేబీఎస్ నుంచి షామీర్పేటకు మెట్రో సర్వీసులను అందించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే నూతన సంవత్సర కానుకగా ఆయా సర్వీసులకు అవసరమైన డిపిఆర్ లను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా మెట్రో సేవల కోసం ఎదురుచూస్తున్న అయ్యా ప్రాంతాల ప్రజల కల నెరవేరినట్లు అయింది. తమ కలను సాకారం చేసిన ప్రియతమ నేత మైనంపల్లి హనుమంతరావుకి వారంతా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గత పదివేలుగా మెట్రో సేవల కోసం ఎంతో ఎదురుచూస్తున్నామని గత పాలకులు తమ విజ్ఞప్తులను వినతిని పట్టించుకోలేదని.. కానీ మా మైనంపల్లి హనుమంతన్న మెట్రో సేవలన్ సాధించడంలో విజయం సాధించారని వారు కొనియాడారు.

# సింగరేణిలో పాత పని వేళలు కొనసాగించాలి.



కబురు న్యూస్, రామగిరి ప్రతినిధి జనవరి 1.

సింగరేణిలో పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఐ ఎన్ టి యు సి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గని ప్రాజెక్టు అధికారి కి వినతిపత్రం అందజేశారు. కార్మికుల పని వేళల్లో మార్పుల గురించి ఆలోచన చేసి మార్చే యత్నం విరమించుకోవాలని కోరారు. ఇప్పుడున్న పనివేళలు మాత్రమే అనుకూలంగా ఉన్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. పాత పద్ధతిలోనే పనివేళలను కొనసాగించాలని కోరుతూ ఓసిపి వన్ సైట్ ఆఫీసులో ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరించిన వినతి పత్రాలను ప్రాజెక్టు అధికారి రాజశేఖర్ గని మేనేజర్ ఉదయ్ హరిజనులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గనిఫిట్ కార్యదర్శి వెంకటస్వామితోపాటు నాయకులు ఎం ప్రభాకర్ రెడ్డి ఆనంద్ సంజీవయ్య కనకసేనారెడ్డి బాల అంకుశం రాజిరెడ్డి సమ్మిరెడ్డి సాంబయ్య వెంకటస్వామి తదితరు గని ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీలు.

కబురు న్యూస్, మెదక్ నర్సాపూర్.జనవరి 01..





మెదక్ జిల్లా నర్సాపూర్ మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో ఏడుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లింగం తెలిపారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాత్రి తనిఖీలు చేపట్టినట్టు ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలతో రోడ్లపైకి వచ్చిన పలువురికి పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ వచ్చిందని. వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ & కొమిరిశెట్టి ఫౌండేషన్

## ముత్యాల ముగ్గుల పోటీలు





కబురు న్యూస్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 01

మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు చందానగర్ డివిజన్ పరిధిలో గల దీప్తిశ్రీ నగర్ కాలనీ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు.ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో శ్రీమతి తాటిచర్ల వరలక్ష్మి, శ్రీమతి అనూషా జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 30మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు శ్రీమతి అనసూయాదేవి, శ్రీమతి కృష్ణ కుమారి, డి .వరలక్ష్మి సి .శారద మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు వాణి సాంబశివరావు, శ్రీమతి కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

# చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.



కబురు న్యూస్, మెదక్ నర్సాపూర్.జనవరి 01..

మెదక్ జిల్లానర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండలం,తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులు ముఖ్యమంత్రి సహాయనిధికి ధరకాస్తు చేసుకోగా వారికి మంజూరైన 2,32,000/బి రెండు లక్షల ముప్పై రెండు వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు సార కిషోర్ గౌడ్ కి అందజేశారు .

# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన కేశవపట్నం....

- కన్నుల పండుగ వలె అయ్యప్ప పడిపూజ...
- హాజరైన భక్త కోటి జనం...

కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 1







అయ్యప్ప మాలదరణ భక్తుల అయ్యప్ప నామస్మరణతో, కేశవపట్నం గ్రామం అయ్యప్ప నామ స్మరణతో దద్దరిల్లింది. బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం, రైస్ మిల్లర్స్ అధ్యక్షులు, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త తనకు ప్రభాకర్ స్వగృహములో అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప పడిపూజకు అయ్యప్ప మాలదరణ భక్తులు, నాన్ సాములు, అయ్యప్ప మాలతరణ భక్తులు ఆటపాటలతో, హాజరై భక్తకోటి జనం అయ్యప్పను స్మరించి, కేశవపట్నం గ్రామం దద్దరిల్లేలా అయ్యప్పను స్మరించుకొని అయ్యప్ప కృపకు ప్రాతృ అయ్యారు. పూజా కార్యక్రమానికి హాజరైన భక్తకోటి జనానికి అన్న ప్రసాదం, అయ్యప్ప ప్రసాదం. తణుకు ప్రభాకర్ దంపతులు కుటుంబ సభ్యులు ఆహ్వానితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య , హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మానకొండూరు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు గాజుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు గొడిశాల రాజకుమురయ్య, దొంగల రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆడేపు అజయ్, యూత్ కాంగ్రెస్ మానకొండూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల ప్రవీణ్, నాయకులు జనగాం శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారవేత్తలు అయ్యప్ప మాలదరణ

# మంత్రి పొన్నంకు శుభాకాంక్షలు తెలిపిన హుజురాబాద్ నాయకులు...



కబురు న్యూస్,-హుజురాబాద్ జనవరి 01..

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో బుధవారం హుజరాబాద్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హుజురాబాద్ పట్టణానికి చెందిన కొలిపాక శంకరును హనుమాన్ దేవాలయం చైర్మన్ గా నియమించడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి రావాలని ఈ సందర్భంగా మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడూరు స్వామి రెడ్డి, నేరెళ్ల మహేందర్ గౌడ్, మేకల తిరుపతి, మైనార్టీ నాయకులు ఎండి ఇమ్రాన్, నలుబాల వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

# మంథని నియోజకవర్గ మరియు పెద్దపల్లి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన

మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు...

కబురు న్యూస్, రామగిరి జనవరి 1



మంథని నియోజకవర్గ ప్రజలకు, మరియు జిల్లా వాసులందరికి హృదయ పూర్వక 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు...ఈ కొత్త సంవత్సరములో ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, మరింత ఉన్నత స్థాయిలో గడపాలని అ భగవంతుని మనస్పూర్తిగా కోరుకుంటూ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు మా ప్రభుత్వం తరుపున, ప్రతి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల తరుపున శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.

# పోటీతత్వంతోనే విజయాలు సొంతం

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**కబురు న్యూస్, బెజ్జంకి:**
పోటీ తత్వంతో ఆడినప్పుడే క్రీడల్లో విజయాలను సొంతం చేసుకోవచ్చని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం బెజ్జంకి మండల కేంద్రంలో బెజ్జంకి క్రికెట్ అసోసియేషన్ (బీసీఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 47వ ఉమ్మడి జిల్లా స్థాయి ఎమ్మెల్యే క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించాలన్నారు. నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా క్రీడల్లో సత్తా చాటవచ్చన్నారు. గ్రామీణ ప్రాంత యువకులు క్రికెట్ లో చక్కటి ప్రదర్శన ద్వారా గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని, తద్వారా మానకొండూర్ నియోజకవర్గానికి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని, ఓటమి గెలుపునకు నాంది కావాలన్నారు. 47సంవత్సరాలుగా నిర్విరోధంగా క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడం గొప్ప విషయమని ఆ నిర్వాహకులను కొనియాడారు. ఈ




కార్యక్రమంలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు కర్రవుల శంకర్, అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్,లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సందీప్,పార్టీ నాయకులు చెప్యాల శ్రీనివాస్, పర్ష సంతోష్, ఎండీ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తుల సందడి

**కబురు న్యూస్, వర్గల్ జనవరి 01,**



నూతన సంవత్సర సందర్భంగా సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాల్లో భక్తుల సందడితో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దాదాపు పదివేల మందికి పైగా భక్తులు కుటుంబ సభ్యులతో స్వామి నామస్మరణ చేసుకుంటూ దర్శించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీమతి ఎస్ అన్నపూర్ణ పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది సుధాకర్, పాండు, నరేందర్ గౌడ్, మరియు ఇతర సిబ్బంది తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది

## అమెరికా హొటళ్లలో భారతీయులకు పెరిగిన మర్యాద..



**- మనోళ్ల కోసం అక్కడి హొటళ్లలో టీ, సమోసా, భారతీయ టీవీ ఛానెల్స్!.**
**- భారత పర్యాటకులను ఆకర్షించేందుకు అమెరికన్ హొటళ్ల వినూత్న పంథా**
**- గతేడాది అమెరికాలో పర్యటించిన 19 లక్షల మంది భారతీయులు..**

**కబురు న్యూస్, అమెరికా జనవరి 1**
2019తో పోలిస్తే 48 శాతం వృద్ధి నమోదైందన్న ఎన్‌టీటీఓ డేటా విజిటింగ్, బిజినెస్ వీసాలు పెరగడం ఇందుకు కారణం భారత పర్యాటకులను ఆకర్షించేందుకు అమెరికన్ హొటళ్లు వినూత్న పంథా అనుసరిస్తున్నాయి. టీ, సమోసా అమ్ముతున్నాయి. లాంజుల్లో భారతీయ టీవీ ఛానళ్లను పెడుతున్నాయి. యూఎస్ నేషనల్ ట్రావెల్ అండ్ టూరిజం ఆఫీస్ (ఎన్‌టీటీఓ) డేటా ప్రకారం 2024లో 19 లక్షల మంది భారతీయులు అమెరికాలో పర్యటించారు. 2019తో పోలిస్తే 48 శాతం వృద్ధి నమోదైంది. విజిటింగ్, బిజినెస్ వీసాలు పెరగడం ఇందుకు కారణం. వ్యాపార సందర్శనల కోసం జారీ చేసే బిజినెస్ వీసాలు 50 శాతం పెరిగాయి. అలాగే పర్యటనల కోసం ఇచ్చే విజిటింగ్ వీసాలు 43.5 శాతం పెరుగుదలను నమోదు చేశాయి. అందుకే అమెరికాకు మనోళ్లు భారీగా క్యూ కట్టారు. దీన్ని తమకు అనుకులంగా మార్చుకున్న అక్కడి హొటళ్లు భారతీయ పర్యాటకులను ఆకర్షించే పనిలో పడ్డాయి. హొటళ్ల లాబీలలో చాయ్, సమోసాలను పెట్టడంతో పాటు గెస్ట్ రూమ్‌లలో ప్రముఖ భారతీయ టీవీ చానెళ్ళను ప్రసారం చేస్తున్నాయని ఆసియన్ అమెరికన్ హొటల్ ఓనర్స్ అసోసియేషన్ సీఎం లారా లీ బ్లేక్ తెలిపారు. మరోవైపు చైనా, జపాన్, దక్షిణ కొరియా పర్యాటకుల శాతం 50 నుంచి 25 వరకు తగ్గి

# నేతన్న విగ్రహం భూమి పూజ

**కబురు న్యూస్, గజ్వేల్ జనవరి 01**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక పద్మశాలి చేనేత సహకారం సంఘం ముందు బుధవారం పద్మశాలి కి సంబంధించిన నేతన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అధ్యక్షులు దేవులపల్లి రాజారాం. తలకొక్కుల లక్ష్మణ్. దేవదాస్.మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్. రాష్ట్ర నాయకులు ఆడెపు స్వర్గం రాజేశం.మాజీ అధ్యక్షులు గాడి పల్లి శ్రీనివాస్ మరియు తలకొక్కుల దుర్గ ప్రసాద్. యువజన విభాగం అధ్యక్షులు ప్రేమ్ కుమార్ తో పాటు సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరై గజ్వేల్ పట్టణంలో పద్మశాలి కులస్తుల గురించి చిహ్నంగా ఉండే నేతన్న విగ్రహా ఏర్పాటు సంతోషదాయకమని కాబట్టి విగ్రహాన్ని మన పద్మశాలి చేనేత సహకార సంఘం ముందు ఏర్పాటు చేయడం



అభినందనీయమని అలాగే పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను కూడా ఆవిష్కరించారు అనంతరం సభ్యులకు క్యాలెండర్లను అందజేశారు అలాగే చేనేత నేతన్న విగ్రహానికి తమ వంతు విరాళాలు ఇవ్వడానికి దాతలు ముందుకు వచ్చారు వారందరికీ తెలిపిన అధ్యక్షులు రాజారామ్ పద్మశాలి కుల బంధువులందరికీ కూడా హృదయపూర్వక కృతజ్ఞతలు పట్టణం చెందిన ప్రముఖ హనుమాన్ నాయకులు పెద్దలు యువకులు పాల్గొన్నారు

# చెరుకు ముత్యంరెడ్డి విగ్రహాని ఆవిష్కరించిన మైనంపల్లి హనుమంతరావు

**కబురు న్యూస్, తొగుట జనవరి 01**

మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి విగ్రహన్ని ఆవిష్కరించిన మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు సిద్దిపేట జిల్లా తొగుట మండలం బండారుపల్లి మెట్టు గ్రామంలో మాజీ మంత్రి, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే చెరుకు ముత్యంరెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమము మరియు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు ముత్యంరెడ్డి అని అన్నారు. ఆయన చేసిన సేవలు



మరువలేనివని పేర్కొన్నారు వారితోపాటు మన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం లోని వివిధ మండల పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మాజీ ఏఎంసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, తాజా మాజీ సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎస్సీ సెల్, బీసీ సెల్, నాయకులు మహిళా నాయకురల్లు ప్రజా ప్రతినిధులు చెరుకు కుటుంబ అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.....

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలు.



**కబురు న్యూస్, గజ్వేల్ జనవరి 01**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని హబ్లో గల అంబేద్కర్ బాలుల బీసీ హాస్టల్లో విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి గజ్వేల్ పట్టణ నాయకుడు జంగం రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఇందిరా పార్క్ చౌరస్తాలో గాడేపల్లి భాస్కర్ గాడేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి , వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నక్క రేగొండ గౌడ్ , బోస్, సమీర్, శివారెడ్డి, అజ్గర్, సురేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రాష్ట్ర మాజీ ఆరోగ్య మరియు ఆర్థిక శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావును హైదరాబాదులో వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదస్ శ్రీనివాస్**



# వికలాంగుల నెట్ వర్క్ ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం

**- ముఖ్య అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద్ భాస్కర్**
**- సీనియర్ హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్**
**- డాక్టర్ విజయ్ భాస్కర్**

**కబురు న్యూస్, హైదరాబాద్ బేగంపేట్ ప్రతినిధి**



వికలాంగుల నెట్ వర్క్ అద్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో వికలాంగుల సంఘాల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం టూరిజం ప్లాజా బేగంపేటలో సోమవారం జరిగింది.మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద భాస్కర్, ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయవాది, రాపోలు భాస్కర్ , డా. విజయ్ భాస్కర్ అతిథులుగా పాల్గొన్నారు.
ఈ సమావేశంలోఆమోదించిన ముఖ్యమైన తీర్మానాలు. యాదాద్రిలో వికలాంగుల ఆస్పత్రి తిరుపతిలో బర్డ్ ఆస్పత్రి మాదిరిగా వెంటనే నిర్మించుకోవాలని.అఖిల భారత కాంగ్రెస్ పార్టీ AICC, తెలంగాణ PCC, మ్యానిఫెస్టో హామీలన్నీ అమలు చేయాలని.ముందుగా స్థానిక సంస్థల్లో



రిజర్వేషన్లు కల్పించాలని.సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు తేది 8th Nov, అమలుకు రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రభుత్వాలపై వత్తిడి తేవాలని.అన్నీ సంఘాలు ఏకమై, రాజకీయాలకు అతీతంగా హక్కుల సాధనకు కృషి చేయాలని తీర్మానం చేశారు.
పై తీర్మానాలతో పాటు, సంఘాల కోరిక మేరకు చేసిన ప్రతిపాదనల అమలుకు సెమినార్లు, సమావేశాలు, ధర్నాలు, ఛలో ఢిల్లీ అన్ని రకాల సంఘటిత కార్యక్రమాలు నిర్వహించాలని అన్ని సంఘాలు ముక్త కంఠంతో ఆమోదించాయి.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పద్మావతి ఇన్ స్టూట్ ఫర్ ది దిజబుల్ పద్మావతి,nprd ఇండియా తుడుం రాజేందర్,Tvhss కిరణ్ గుత్తికొండ, vhps అందె రాంబాబు, fed నాగబూశనం, nprdవెంకట్,fed బాలక్రిష్ణ రెడ్డి,good way foundation, శణ్ముఖరావు, లెప్రసి నరసప్ప, మరుగుజ్జు సంఘం బుగ్గ మల్లేష్,bvps గిద్దె రాజేష్,dss గౌని యాదగిరి, brctఅన్న మహేష్,దివ్యాంగుల నాయకులు శంకర్ నాయక్, ప్రసాద్, వెంకన్న,వికలాంగుల ఉద్యోగ సంఘాల నుండి అబిబ్, మహేందర్,వివిధ వికలాంగులు మల్లేష్, కళాజ్యోతి, ఉమారాణి, యశోద, ఫౌజియ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ను బలోపేతం

**కబురు న్యూస్, హైదరాబాద్ జనవరి 1**
రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్ లోని తన నివాసంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన Annual Report ను శాఖ డైరక్టర్ జనరల్ కమల్ హాసన్ రెడ్డి గారితో కలిసి ఆవిష్కరించారు.



ఈ ఆవిష్కరణ లో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... రాష్ట్రంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ను బలోపేతం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిషేధిత, నకిలీ మందులు, MRP Violations పాల్పడుతున్న వారిపై, ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా రాష్ట్రానికి సరఫరా చేస్తున్న డ్రగ్స్ రాకెట్ కు పాల్పడుతున్న అక్రమార్కులపై ఎంతో సమర్థవంతంగా, కఠినంగా వ్యవహరించి 2024 వ సంవత్సరంలో 573 కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు.
(2023 లో కేవలం 56 కేసులు నమోదు అయ్యాయి)
నకిలీ మందుల తయారీ చేసే, సరఫరా చేసే వారిపై కఠినంగా వ్యవహరించి అక్రమార్కులపై కేసులు నమోదు చేసిన డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు. రాష్ట్రం లో డ్రగ్స్ రాకెట్ నిర్వహించే వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. అనుమతులు లేని మెడికల్ , ఫార్మా కంపెనీల పై చర్యలు చేపట్టాలన్నారు. మందుల కొనుగోలులో ప్రజలు అవగాహన ను పెంచుకోవాలని మంత్రి సూచించారు.
ఈ కార్యక్రమంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ Annual Report విడుదల కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ రాందాన్, డిప్యూటీ డైరెక్టర్ లు రాజవర్ధన చారి, పి. సరళ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు గోవింద సింగ్ నాయక్, అనిల్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.

**కబురు న్యూస్, హైదరాబాద్ జనవరి 1**
Jbs (జూబ్లీ బస్ స్టాండ్) లో ప్రయాణికులతో ముచ్చటించారు..బస్ స్టేషన్ లో టాయిలెట్స్ పరిశీలించారు..రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్ లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు..క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. Jbs లో ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు..రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్శిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..Jbs లో శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడారు ... బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు .





బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు . షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు..
స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒకవేళ అలాంటి పిర్యాదులు వస్తె చర్యలు తప్పవని హెచ్చరించారు..డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించారు.. ఫ్లాట్ ఫాం లను పరిశీలించారు .ఫ్లాట్ ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు .ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు..మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఇతర అధికారులు ఉన్నారు..

# గడువులోగా దక్షిణ కొరియా అధ్యక్షుడిని అరెస్టు చేస్తాం: విచారణ బృందం

**కబురు న్యూస్,సియోల్: జనవరి 1**
దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఎమర్జెన్సీ వివాదం నేపథ్యంలో ఇప్పటికే అభిశంసనను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. యూన్‌ను అరెస్టు చేసేందుకు దర్యాప్తు అధికారులు కోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం అందుకు అంగీకరించినట్లు దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. జనవరి 6లోపు యూన్ సుక్ యోల్ అరెస్టు ప్రక్రియను పూర్తి చేస్తామని విచారణాధికారులు తాజాగా ప్రకటించారు.
ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ.. దక్షిణ కొరియా అధ్యక్షుడు ఇటీవల 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో యూన్ సుక్ తన ప్రకటనను విరమించుకున్నా.. ఆయన తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'మార్షల్ లా' అమలును వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా.. పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది.



ఆయనకు వ్యతిరేకంగా విపక్షాలు పార్లమెంట్(జాతీయ అసెంబ్లీ)లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. తీర్మానానికి అనుకూలంగా 204 మంది ఓటేయగా.. 85 మంది మాత్రమే వ్యతిరేకించారు. దీంతో ఆయన తన అధ్యక్ష అధికారాలను, విధులను ప్రధానమంత్రి హన్ డక్ సూకి అప్పగించాల్సి వచ్చింది. యూన్‌ను తప్పించాలా, కొనసాగించాలా అన్న అంశాన్ని ఈ కోర్టు 180 రోజుల్లోగా తేల్చనుంది. కాగా యూన్ సైతం దక్షిణ కొరియా అధ్యక్ష పదవి నుంచి వైదొలిగే యోచనలో ఉన్నట్లు ఆయన సీనియర్ సలహాదారులు, కార్యదర్శులు చెబుతున్నారు.

# 72 గంటల్లో అమెరికా రెండో రీపర్ డ్రోన్‌ను కూల్చిన హుతీలు

**కబురు న్యూస్,యెమెన్‌లో: జనవరి 1**
యెమెన్‌లో హుతీ రెబల్స్ అమెరికాకు చెందిన అత్యాధునిక ఎక్యూ-9 డ్రోన్‌ను కూల్చారు. ఈ శ్రేణికి చెందిన డ్రోన్‌ను వారు కూల్చడం వరుసగా 72 గంటల వ్యవధిలో ఇది రెండోసారి. ఈ విషయాన్ని హుతీల ప్రతినిధి వెల్లడించారు. "72 గంటల్లో రెండో డ్రోన్‌ను మా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ కూల్చగలిగింది. ఈ యుద్ధంలో ఇటువంటి డ్రోన్‌ను కూల్చడం ఇది 14వ సారి" అని పేర్కొన్నారు. స్థానికంగా అభివృద్ధి చేసిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ సాయంతోనే ఆ డ్రోన్‌ను కూల్చేసినట్లు వెల్లడించారు.హుతీలు అంతర్జాతీయ సముద్ర మార్గంలోని నౌకలపై దాడులు చేస్తున్నారు. ముఖ్యంగా అమెరికా మిత్రపక్షలు, ఇజ్రాయెల్ నౌకలను లక్ష్యంగా చేసుకొంటున్న విషయం తెలిసిందే.హుతీలకు ఇజ్రాయెల్ తీవ్ర హెచ్చరికలు..ఇటీవల ఐరాసలోని ఇజ్రాయెల్ ప్రతినిధి డానీ డానన్ మాట్లాడుతూ హుతీలను తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. తమ దేశంపై క్షిపణి దాడులు ఆపకపోతే హమాస్, హెజ్‌బొల్లాకు పట్టిన దారుణమైన గతే పడుతుందని పేర్కొంది. పశ్చిమాసియాలో ఏ లక్ష్యంపైన అయినా దాడి చేయగల సత్తా తమ దేశానికి ఉందని పేర్కొన్నారు.
అంతకు కొద్ది గంటల ముందే టెల్ అవీవ్ సమీపంలోని బెన్ గురియాన్ ఎయిర్‌పోర్టుపై దాడికి హుతీలు తీవ్రంగా ప్రయత్నించారు. దీనిలో భాగంగా హైపర్‌సోనిక్ మిసైల్‌తోపాటు జుల్ఫీకర్ బాలిస్టిక్ క్షిపణిని కూడా ప్రయోగించారు. ఆ తర్వాత కొన్ని గంటలకే అమెరికా యుద్ధ నౌకల నుంచి యెమెన్‌లోని హుతీ స్థావరాలపై భారీగా దాడులు జరిగాయి.



## హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ లో జరగబోయే బీసీ మహాసభను విజయవంతం చేయండి




**కబురు న్యూస్, హైదరాబాద్ జనవరి 1**
ఈ నెల మూడో తారీకు రోజున ఇందిరా పార్క్ దగ్గర సావిత్రి పూలే జన్మదిన సందర్భంగా జరగబోయే బీసీ మహాసభను విజయవంతం చేయాలని శాతవాహన యూనివర్సిటీ ముందు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ నాయకులు నైతం మహేష్ గారు మాట్లాడుతూ బీసీ లో ఉన్న అన్ని కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని, సావిత్రిబాయి పూలే ఆశయాలను కాపాడే వారసుల్లాగా పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ మహాసభను విజయవంతం చేయాలని కామారెడ్డిలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని మాట ఇచ్చిన ప్రభుత్వం ఆ మాట నిలబెట్టుకునేలా చూడాలని ఈ సభతో ప్రభుత్వం బీసీలకు న్యాయం చేసే విధంగా ఈ సభను విజయవంతం చేయాలని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడకుంట రమేష్, గోపతి అన్వేష్ ,వడ్లకొండ మనోహర్, శివ పవన్, అఖిల్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తలసాని



**కబురు న్యూస్, హైదరాబాద్ జనవరి 1**
మాజీమంత్రి, సనత్ నగర్ MLA తలసాని శ్రీనివాస్ యాదవ్ BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ KTR కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్ లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## భారత్‌తో సంబంధాలు.. బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ కీలక వ్యాఖ్యలు



అనేక విషయాల్లో బంగ్లాదేశ్ భారత్‌పై ఆధారపడి ఉందని ఆ దేశ ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్-ఉజ్-జమాన్ అన్నారు. భారత్ కూడా వివిధ సౌకర్యాలను తమ నుంచి పొందుతోందని..తమ ప్రభుత్వానికి భారత్ చాలా ముఖ్యమైన పొరుగుదేశమని పేర్కొన్నారు. న్యూఢిల్లీ వ్యూహాత్మక ప్రయోజనాలకు విరుద్ధంగా తాము ఎటువంటి చర్యలు తీసుకోమన్నారు. అదే విధంగా భారత్ కూడా తమ ప్రయోజనాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆశిస్తున్నామన్నారు.
సరిహద్దుల్లో ఇరుదేశాలకు సంబంధించిన సమస్యలను కలిసి పరిష్కరించాల్సి ఉంటుందని జమాన్ పేర్కొన్నారు. ఇందుకోసం ఇరుపక్షాల మధ్య సంబంధాలు సమాన హోదాతో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని కోరారు. భారతీయులు అనేకమంది బంగ్లాదేశ్‌లో ఉపాధి పొందుతున్నారని.. బంగ్లా ప్రజలు వైద్యసదుపాయాల కోసం భారత్‌కు వెళ్తుంటారని పేర్కొన్నారు. వాణిజ్యపరంగా ఇరుదేశాల మధ్య మంచి సంబంధాలున్నాయని అన్నారు. ఏదేశమైనా మరో దేశం నుంచి ప్రయోజనం పొందాలనుకుంటుందని..అది తప్పేమీ కాదని అన్నారు.
చిట్టగాంగ్ కొండ ప్రాంతాల్లో అశాంతి చెలరేగడాన్ని తాము అనుమతించబోమని అన్నారు. దేశంలో పరిస్థితులు అదుపులో ఉండాలంటే సైన్యం రాజకీయాల్లో జోక్యం చేసుకోవద్దని అన్నారు. ఇంతకు ముందు పరిపాలనలో జోక్యం చేసుకున్నందునే ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేసుకున్నారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో యూనస్ ప్రభుత్వానికి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.
రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్‌లో అల్లర్లు సృష్టించడంతో ఆ దేశ మాజీ ప్రధాని షేక్‌హసీనా పదవిని కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు బలహీనం అయ్యాయి. అయినప్పటికీ భారత్-బంగ్లాదేశ్ మధ్య సత్సంబంధాలను కొనసాగించాలని భావిస్తున్నట్లు ఇరుదేశాలు పేర్కొంటున్నాయి.

## ఆస్ట్రేలియా పేరెంట్ వీసా.. నిరీక్షణ గడువు 31ఏళ్లు

ఆస్ట్రేలియా పేరెంట్ వీసా కోసం సుదీర్ఘ కాలం వేచిచూడాల్సి వస్తున్నట్లు తెలుస్తోంది. కాంట్రిబ్యూటరీ పేరెంట్ వీసా కోసం 14ఏళ్లు నిరీక్షించాల్సి వస్తుండగా.. జనరల్ పేరెంట్ వీసా కోసం 31ఏళ్లు ఆగాల్సి వస్తున్నట్లు తాజా నివేదిక వెల్లడించింది. ఇలా ఈ వీసా కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో గడిచిన మూడేళ్లలో 2300 మంది చనిపోయినట్లు ఆస్ట్రేలియా హోంమంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# షూటింగ్ షురూ..

## ఎస్ఎస్ రాజమౌళి, మహేష్‌బాబు కాంబో భారీ సినిమా

కబురు సినిమా జనవరి 2:
సూపర్‌స్టార్ మహేష్ బాబు హీరోగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో పాన్ వరల్డ్ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే! ప్రీ ప్రొడక్షన్ వర్క్ జోరుగా సాగుతోంది అయితే. సినిమా సెట్స్ మీదకు ఎప్పుడు వెళుతుంది? అని ప్రేక్షకులంతా ఆతురతగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు వాళ్లందరికీ గుడ్‌న్యూస్ అందింది. జనవరి 2వ తేదీ, గురువారం నాడు పూజా కార్యక్రమాలతో మహేష్ బాబు, ఎస్ఎస్ రాజమౌళి సినిమా లాంఛనంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో ఉదయం పది గంటలకు ఓపెనింగ్ జరుగుతుంది. మామూలుగా తన సినిమా ప్రారంభోత్సవానికి మహేష్ బాబు హాజరు కారు. మరి ఈ సినిమాకు వస్తాడా లేదా అన్నది చూడాలి. ఈ కార్యక్రమానికి పరిశ్రమలో ప్రముఖులతోపాటు వంద మందికి పైగా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిసింది. 'ఆర్ఆర్ఆర్' సినిమా చిత్రీకరణలో కొంత భాగం అల్యూమినియం ఫ్యాక్టరీలోనే షూటింగ్ చేశారు. ఆ సమయంలోను రాజమౌళి ఆఫీస్ అక్కడే ఏర్పాటు చేశారు. బాహుబలి కోసం రామోజీ ఫిలిం సిటీలో చిత్రీకరణ చేసినప్పుడు తన ఆఫీసును అక్కడే ఏర్పాటు చేశారు రాజమౌళి. ఇప్పుడు కూడా అంతే... అల్యూమినియం ఫ్యాక్టరీలో మహేష్ బాబు సినిమా షూటింగ్ కొంత చేసేలా ప్లాన్ చేస్తున్నారు. అందుకని ఆఫీస్ అక్కడ ఏర్పాటు చేశారు. సుమారు ఏడాదిగా అక్కడ ఈ సినిమా పనులు చేస్తున్నారని సన్నిహితుల నుంచి సమాచారం. ఈ సినిమా మొదటి షెడ్యూల్ ఆఫ్రికాలో జరగనుంది. కొన్ని రోజుల క్రితం కెన్యాలోని అంబోసెలి నేషనల్ పార్క్ వెళ్లిన రాజమౌళి, లొకేషన్ రెక్కీ నిర్వహించి వచ్చారు. ఆయనతో పాటు తనయుడు ఎస్ఎస్ కార్తికేయ కూడా ఉన్నారు. ఇప్పుడు ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ ఆఫ్రికాలో ప్లాన్ చేస్తున్నారు. కెన్యాతోపాటు సౌత్ ఆఫ్రికాలోని కొన్ని లొకేషన్లలో కూడా షూటింగ్ చేసే అవకాశం ఉందని తెలిసింది. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్. నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.




# నవోత్సాహంతో 2025 లోకి..





కబురు సినిమా జనవరి 2:
కొత్త ఆశలు.. సరికొత్త ఉత్సాహంతో 2025 డైరీ తొలి పేజీ తెరిచేసుకుంది. గడిచిన కాలం నేర్పిన పాఠాల్ని మననం చేసుకుంటూ.. తప్పొప్పుల్ని సరిదిద్దుకుంటూ.. గత విజయాలిచ్చిన స్ఫూర్తితో కొత్త డైరీలోని ప్రతి పేజీని అందంగా ముస్తాబు చేసుకుంటూ వెళ్లడమే మన బాధ్యత. కొద్దిమంది కథానాయికలు సైతం జ్ఞాపకాల్ని గుర్తుచేసుకుంటూ... ఉత్సాహంతో కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతున్నారు."2024 నాకు పంచిన ప్రేమ, అనుభవాలు, జ్ఞాపకాల విషయంలో ఎంతో కృతజ్ఞతగా ఉన్నా. గత ఏడాది నాకు చాలా నేర్పింది. ఎంతోమంది అద్భుతమైన వ్యక్తులతో కలిసి పనిచేసే అవకాశం దక్కింది. సానుకూలమైన అంశాలు నాలో మరింత ఉత్సాహాన్ని నింపాయి. 2025 మరింత ఆనందాన్ని పంచుతుందని నమ్ముతున్నా. గడిచిన ఏడాది చేసిన సినిమాలు ఈ సంవత్సరం ప్రేక్షకుల ముందుకొస్తాయి. వాటి కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నా" అని చెప్పారు కృతిశెట్టి . 2025లో మూడు తమిళ సినిమాలతో వరుసగా సందడి చేయనున్నారామె."గడిచిన ఏడాది కాలాన్ని వెనక్కితిరిగి చూసుకుంటే అంతా ఓ మ్యాజిక్‌లా అనిపించింది. నేను ఎక్కడికి వెళ్లినా ప్రేక్షకులు చూపించిన ప్రేమ, వాళ్లు అందించిన మద్దతే గుర్తొస్తోంది. ఈ జీవితాన్ని ప్రతి సెకనూ విలువైనదిగా చేశారు. నామీద నాకు నమ్మకం లేని రోజుల్లోనూ నాకు ప్రోత్సాహాన్నిచ్చి కెరీర్‌లో కష్టతరమైన దశని దాటేంత శక్తిని ఇచ్చారు. 2024లో నాకు అద్భుతమైన ఫలితాలు వచ్చాయంటే కారణం, అంతకుముందు ఏడాదిలో నేను పడిన కష్టం చాలా ఉంటుంది. 2025 నాకు మరింత ప్రోత్సాహకరంగా ఉంది. నాపైన ఉన్న అంచనాలకి దీటుగా పనిచేస్తూనే ఉంటా" అంటున్నారు మీనాక్షి చౌదరి . ఈమె 2024 లో తెలుగు, తమిళ భాషల్లో కలిపి ఆరు సినిమాలతో సందడి చేశారు. త్వరలోనే 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో వినోదం పంచనున్నారు. నవీన్ పొలిశెట్టితో కలిసి 'అనగనగా ఒక రాజు' చిత్రంలో సందడి చేస్తున్నారు. "కొత్త ఏడాదంటే నాకు నా కెరీర్ ఆరంభమే గుర్తొస్తుంది. డిసెంబరు 30న నా తొలి సినిమా విడుదలైంది. ఎనిమిదేళ్లుగా సాగుతున్న ఈ ప్రయాణంలో నేనేమైనా చేశానంటే దానికి కారణం ప్రేక్షకులు పంచిన ప్రేమ, అందించిన సహకారమే" అంటున్న రష్మిక గత ఏడాది 'పుష్ప2'తో తిరుగులేని విజయాన్ని అందుకున్నారు. ఆమె ప్రస్తుతం సల్మాన్‌ఖాన్‌తో కలిసి 'సికందర్'లో నటిస్తున్నారు. 'ది గర్ల్ ఫ్రెండ్', 'కుబేర' తదితర చిత్రాల్లో నటిస్తున్నారు.

# 6న హరిహర వీరమల్లు పాట రిలీజ్

కబురు సినిమా జనవరి 2:
ప్రాంతీయ భాషా చిత్రాలతోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అతికొద్ది మంది కథానాయకులలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఒకరు. ఆయన తన సినీ ప్రయాణంలో తొలిసారిగా 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. జ్యోతి కృష్ణ ఈ భారీ యాక్షన్ ఎపిక్‌ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న 'హరి హర వీర మల్లు' చిత్ర పాటల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అభిమానులు, ప్రేక్షకుల్లో ఉత్సాహం నింపే వార్తను తాజాగా నిర్మాతలు పంచుకున్నారు. 'హరి హర వీర మల్లు' నుంచి 'మాట వినాలి' అంటూ సాగే మొదటి గీతాన్ని జనవరి 6వ తేదీన ఉదయం 9:06 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ప్రత్యేక పోస్టర్ ను వదిలారు. తుఫానుకి ముందు ప్రశాంతతలా, యుద్ధానికి ముందు చిరునవ్వు చిందిస్తూ ప్రశాంతంగా కనిపిస్తున్న యోధుడిలా ఉన్న పవన్ కళ్యాణ్ లుక్ పోస్టర్ లో ఆకట్టుకుంటోంది.



# నాని సినిమాలో విషాదం

## గుండెపోటుతో మృతి చెందిన అసిస్టెంట్ సినిమాటోగ్రాఫర్



కబురు సినిమా జనవరి 2:
నాని హీరోగా నటిస్తున్న 'హిట్ 3' షూటింగ్‌లో విషాదం చోటు చేసుకుంది. శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ జమ్మూ కాశ్మీర్, శ్రీనగర్‌లో జరుగుతోంది. ఈ సినిమాకు అసిస్టెంట్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్న కె.ఆర్.క్రిష్ణ అనే మహిళా గుండెపోటుతో మృతి చెందారు. ఆమె వయసు 30 సంవత్సరాలు. కేరళలో పుట్టిన ఆమె సినిమాలపై ఉన్న మక్కువతో సినిమాటోగ్రాఫర్ పని చేస్తున్నారు. క్రిష్ణ మరణం పట్ల సినీ బృందం నివాళులు అర్పించింది.

# కొత్త సంవత్సరంలో అలరించనున్న సినిమాలు ఇవే...

కబురు సినిమా జనవరి 2:
కొత్త సంవత్సరం కొంగొత్త ఆశలు, ఆకాంక్షలతో వచ్చేసింది. అయితే 2024 ఏడాది సినిమా ప్రేక్షకులకు మంచి అనుభవాలను నింపి వెళ్లిన విషయం తెలిసిందే. గుంటూరు కారంతో మొదలైన కొత్త ఏడాది.. ఆ తర్వాత హన్ మాన్, కల్కి, సరిపోదా శనివారం, లక్కీ భాస్కర్, పుష్ప 2 ది రూల్ వంటి సినిమాలతో మర్చిపోలేని జ్ఞాపకాలను మిగిల్చింది. అయితే ఈ ఏడాది కూడా పెద్ద సినిమాలతో పాటు చిన్న సినిమాలు అలరించబోతున్నాయి. ఈ క్రమంలోనే జనవరిలో బాక్సాఫీసు ముందుకు రానున్న చిత్రాలేవో చూసేద్దాం. ఈ ఏడాది టాలీవుడ్‌లో తెలుగు సినిమా కాకుండా ఒక మలయాళం డబ్బింగ్ చిత్రం బోణీ కొడుతుంది. మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం మార్కో. హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. యాక్షన్ జానర్‌లో ఈ సినిమా వచ్చింది. డిసెంబర్ 20న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా.. 5 రోజుల్లో రూ.50 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఇదే సినిమాను తెలుగులో విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సినిమాను తెలుగులో జనవరి 01న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు మేకర్స్. మలయాళ నటుడు టొవినో థామస్, సౌత్ క్వీన్ త్రిష ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం 'ఐడెంటిటీ'. అఖిల్ పాల్, అనాస్ ఖాన్ ఈ సినిమాకు సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. ఈ చిత్రం జనవరి 02న ప్రేక్షకుల ముందుకు రానుంది.గేమ్ ఛేంజర్ ప్రతి సంక్రాంతిలాగే ఈ సంక్రాంతి కూడా రసవత్తరంగా సాగబోతుంది. జనవరి 10న



రామ్ చరణ్ గేమ్ ఛేంజర్‌తో మొదలవ్వనున్న ఈ పోటీ తర్వాత వెంకటేశ్, బాలకృష్ణతో పాటు డబ్బింగ్ సినిమాలు రానున్నాయి. రామ్ చరణ్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా వస్తుడటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి.'డాకు మహారాజ్' గేమ్ ఛేంజర్ వచ్చిన రెండు రోజులకే బాక్సాఫీస్ మీద దండయాత్ర చేయడానికి 'డాకు మహారాజ్' అంటూ వస్తున్నాడు బాలయ్య. బాలకృష్ణ హీరోగా రూపొందుతున్న ఈ యాక్షన్ డ్రామాలో శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలుగా నటిస్తుండగా.. 'వాల్తేరు వీరయ్య' సినిమాతో 2023 సంక్రాంతికి హిట్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.సంక్రాంతికి వస్తున్నాం సంక్రాంతి రేసులో ఉన్న మరో పెద్ద సినిమా సంక్రాంతికి వస్తున్నాం. వెంకటేశ్‌కి ఎఫ్2, ఎఫ్ 3 వంటి సూపర్ హిట్లు అందించిన దర్శకుడు అనిల్ రావిపుడి మరోసారి జతకట్టిన విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబోలో వస్తున్న చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ చిత్రం జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఇవే కాకుండా హిందీ నుంచి కంగనా రనౌత్ నటించిన 'ఎమర్జెన్సీ' సినిమాని జనవరి 17న తీసుకురాబోతుండగా.. సోనూసూద్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న 'ఫతేహ్' జనవరి 10న రిలీజ్ కానుంది.



# పుట్టపర్తి సాయిబాబా సన్నిధిలో సాయి పల్లవి

కబురు సినిమా జనవరి 2:
కొత్త ఏడాది సందర్భంగా అందరూ న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో మునిగితేలుతుంటే సాయి పల్లవి మాత్రం ఆధ్యాత్మికం వైపు వెళ్లింది. కొత్త సంవత్సరం కానుకగా.. ప్రపంచ ప్రసిద్ధి చెందిన పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబాను దర్శించుకుంది సాయి పల్లవి. కుటుంబంతో కలిసి పుట్టపర్తికి వెళ్లిన సాయిపల్లవి ప్రత్యేక పూజలు నిర్వహించింది. అనంతరం బాబా నామస్మరణ చేస్తూ ఆధ్యాత్మికతను చాటుకుంది. ఈ సందర్భంగా పట్టుచీరలో సంప్రదాయంగా మెరిసి ఆకట్టుకుంది. కాగా ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com